క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామికి పూలంగిసేవ



పూలంగిసేవలో స్వామి వారు

జామి: మండలంలోని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద వేంకటేశ్వర ఆలయంలో స్వామి వారికి అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో శనివారం పూలంగిసేవ నిర్వహించారు. స్వామి వారిని వివిధ పుష్పాలు, తులసీదళాలతో అలంకరించి ప్రత్యేక పూజ లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

పరామర్శ



కనకంనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

గుర్ల: మండలంలోని పున్నపురెడ్డిపేటకు చెందిన పున్నపురెడ్డి కనకం నాయుడు మూడు రోజుల కిత్రం తేలు కుట్టడంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కనకంనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు ,వరదా ఈశ్వరరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

హెల్మెట్ తప్పనిసరి



వాహన తనిఖీలు చేస్తున్న సీఐ శ్రీనివాసరావు

గంట్యాడ: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విజయనగరం రూరల్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొఠారు బిల్లి జంక్షన్ కూడలిలో శనివారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీఐ అన్నారు. మైనర్లకు బైక్‌లు ఇవ్వవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫి క్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎస్ఐ సురేంద్రనాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

843 ఎకరాల్లో పచ్చిరొట్టసాగు



పిడిశీలలో పచ్చిరొట్ట సాగును పరిశీలిస్తున్న అధికారులు

గజపతినగరం రూరల్: మండలంలో 843 ఎకరాల్లో రైతులు పచ్చిరొట్టను సాగు చేస్తున్నారని వ్యవసాయశాఖ ఏడీఏ మహారాజ న్ తెలిపారు. పిడిశీల గ్రామంలో పచ్చిరొట్ట సాగును శనివారం ఆయన పరిశీలించారు. ఈసం దర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట ఏపుగా పెరిగిన తర్వాత చేనును కలియదున్నడం వల్ల భూమి సారవంతమవుతుందని అన్నా రు. పచ్చిరొట్ట సాగు చేసే పొలాల్లో పంటల దిగుబడి బాగుంటుందని రైతులకు వివరించారు. అనంతరం దశపత్ర కషాయం తయారీపై అవగాహన కల్పించా రు.ఏఓ ధనలక్ష్మి, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

వరి నారుమడుల పరిశీలన



మరడాంలో వరి నారుమడిని పరిశీలిస్తున్న ఏఓ అనురాధ

దత్తిరాజేరు: మండలంలోని మరడాం,దత్తిరాజేరు గ్రామాల్లో వరి నారుమడులను ఏఓ అనురాధ శనివారం పరిశీలించారు. రైతులతో ఏఓ మాట్లాడుతూ నారు మడుల్లో చేరిన వరదనీరు నిల్వలేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వరినాట్లు వేసే ముందు నారు మడిలో ట్రిజి గుళికలు వేయాలని, ఇలా చేయడం వల్ల పంటను చీడ, పీడలు ఆశించవని చెప్పారు. ఏఓ వెంట వీఏఏలు పోలినాయుడు, సతీష్, కృష్ణవేణి, రామలింగేశ్వరావు ఉన్నారు.

ఎర్రిగెడ్డ 'రామా'ర్పణం



కర్లాం గ్రామంలో ఎర్రిగెడ్డ మధ్యలో నుంచి చేపడుతున్న గోడ నిర్మాణం

- టీడీపీ గ్రామస్థాయి నేత నిర్వాకం
- గెడ్డ మధ్యలో నుంచి గోడ నిర్మాణం
- పక్కనే ఉన్న తన పొలంలో కలిపేసేందుకు ఎత్తుగడ
- ఆపైన రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే లక్ష్యం

చీపురుపల్లి: తమ ప్రభుత్వం అధికారంలో ఉంది కదా ఏం చేసినా అడ్డు అదుపు ఉండదనో..., అధికారులు సైతం చూసినా పట్టించుకోరనో, ఏం చేసినా పరవాలేదు అనే ధోరణిలో టీడీపీ నాయకులు ఉన్నారు. వ్యక్తిగతంగా కలిసొస్తుందంటే పదిమందికి నష్టం జరిగినా ఏం కాదు కానిచ్చేయ్ అనే పరిస్థితులు కల్పిస్తున్నారు. మండలంలోని కర్లాం గ్రామంలో ప్రస్తుతం అదే జరుగుతోంది. ఆ గ్రామంలో ఎంతో మంది రైతు లకు ఉపయోగపడే గెడ్డను అదే గ్రామానికి చెందిన ఓ టీడీపీ నేత, మాజీ ప్రజాప్రతినిధి ఆక్రమించుకునే చర్యలు ప్రారంభించాడు. గెడ్డ మధ్యలో నుంచి దర్జాగా రాతికట్టుతో గోడను నిర్మిస్తూ పక్కనే ఉన్న తన పొలంలో గెడ్డభూమిని కలిపేందుకు పనులు ప్రారంభించాడు. ఇంతజరుగుతు న్నా అధికార యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండగా రైతులు మాత్రం ఏం చేయాలో తెలియక లోలోపల మదనప డుతున్నారు. ఆక్రమణకు దిగింది అధికార పార్టీ నాయకుడు కావడంతో అడ్డుకుంటే ఏం జరుగుతుం దోననే భయంతో రైతులు ముందుకు వచ్చి నిలువ రించలేని పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. గెడ్డ భూమిని ఆక్రమించడమే కాకుండా దర్జాగా గోడ నిర్మిస్తుండడం సర్వత్రా విస్మయాన్ని గురి చేస్తోంది.



గెడ్డ పక్క పొలంలో పనుల కోసం ఉంచిన ఇసుక, రాళ్లు

80 ఎకరాల ఆయకట్టుకు ముప్పు

కర్లాం గ్రామ పరిసరాల్లో ఉన్న తోటపల్లి కాలువకు అనుసంధానంగా సర్వే నంబర్ 229లో ఎర్రిగెడ్డ ఉంది. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 229లో వాగు, సర్కారు పోరంబోకుగా నమోదై ఉండగా గ్రామస్తులు మాత్రం ఎర్రిగెడ్డగా పిలుచుకుంటున్నారు. ఈగెడ్డ నుంచి ప్రవ హించే నీరు దిగువన ఉన్న బట్టి చెరువుకు వెళుతుంది. ఆ చెరువు కింద 80 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటికే ఈ గెడ్డ పైభాగంలో కూడా కొంతమంది రైతులు స్వల్పంగా ఆక్రమణలకు పాల్పడ్డారని చెబుతున్నారు. తాజాగా గ్రామస్థాయి టీడీపీ నేత ఏకంగా గోడ నిర్మాణం చేసి ఆక్రమణకు పాల్పడుతున్న నేపథ్యంలో బట్టిచెరువుకు నీరు వెళ్లదని, దీంతో 80 ఎకరాల పొలాలకు నష్టం వాటిల్లనుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం....

గెడ్డను ఆక్రమించుకుంటున్న టీడీపీ నేతకు గెడ్డ పక్కనే సొంత జిరాయితీ పొలం ఉంది. ఇదంతా గ్రామానికి సమీపంలో మెయిన్‌రోడ్‌ను ఆనుకుని ఉండడంతో ఆ పొలాన్ని రియల్ ఎస్టేట్‌గా తయారు చేసి ప్లాట్లుగా విభజించి విక్రయించాలని సదరు నేత భావిస్తున్నట్లు తెలిసింది. అయితే తన పొలంలో ప్లాట్లకు కాస్త స్థలం తగ్గడంతో గెడ్డను ఆక్రమించుకునేందుకు చూస్తున్నట్లు సమాచారం. అందులోనే ఇప్పటికే గెడ్డ లోతు నుంచి మూడు అడుగుల ఎత్తులో గోడ నిర్మాణం కూడా జరిగింది. ఈ ఆక్రమణ పూర్తయితే గెడ్డ ఇప్పుడున్న వెడల్పులో సగానికి పైగా తగ్గిపోతుందని రైతులు చెబుతున్నారు.

నిర్మాణాలు ఆపాలని చెప్పాం

గెడ్డవాగులో నిర్మాణాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి రాగానే పనులు ఆపాలని చెప్పి ఆపించాం. నిబంధనల ప్రకారం వాగులు, గెడ్డలు, చెరువుల ఆక్రమణలు, వాటిలో నిర్మాణాలు నిషేధం. అందుకే పనులు ఆపించాం. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో విచారణ చేపడతాం.

– ఆనందరావు, ఇన్‌చార్జి వీఆర్‌ఓ, కర్లాం, చీపురుపల్లి మండలం

జాగ్రత్తలు పాటించండి



గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

గజపతినగరం రూరల్: వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు. మర్రివలస పంచాయతీ పరిధిలోని సిగడంవలస, రాయివలస, ఏనుగులవలస గ్రామాల్లో మరుపల్లి పీహెచ్‌సీ వైద్యసిబ్బంది శనివారం పర్యటించారు. ఆయా గిరిజన గ్రామాల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇళ్ల వద్ద టబ్బులు, గోళాల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు దోమల వల్లే వస్తాయని, దోమ తెరలు వినియోగించాలని సూచించారు. ఖాళీగా వదిలేసిన టైర్లు, తాగిపడేసిన కొబ్బరి బొండాల చిప్పల్లో దోమలు వృద్ధి చెందుతాయని, నివా సాల మధ్య వాటిని లేకుండా చూసుకోవాలని చెప్పారు.అలాగే గిరిజనులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఆర్థికసాయం

గుర్ల: మండలంలోని భూపాలపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు శీర కృష్ణ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి సభ్యులు శనివారం కృష్ణ ఇంటికి వచ్చి పరామర్శించి,ఆర్థిక సహాయం అంద జేశారు. కృష్ణ కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతు న్నాడని, చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిసి తమవంతు సహాయం చేశామని దివ్యాంగుల పరిరక్షణ సేవాసమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు కానూరి శంకరరావు, పాండ్రంగి గోపాలరావు, జె.రామారావు, కె.శ్యామల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు



సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్లు

బొండపల్లి: పని చేసే ప్రదేశాల్లో కానీ, సంస్థల్లో కానీ మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్లు రమాదేవి,అనిత అన్నారు. మండలంలోని అంబటివలస గ్రామసచివాలయాల్లో సిబ్బందికి శనివారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తున్నట్లు సమాచారం వస్తే ఆ వివాహాలను అడ్డుకోవాలని సూచించారు. గృహహింసకు గురవుతున్న మహిళలు 181 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు.

గురుపౌర్ణమి వేడుకలు



విద్యార్థుల భరతనాట్యం ప్రదర్శన

వేపాడ: పాటూరు గ్రామంలోని షిర్డీ సాయి బాబా మందిరం వద్ద ఆలయ ధర్మకర్త బందిల రామకృష్ణ ఆధ్వ ర్యంలో శనివారం రాత్రి గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల భరతనాట్యం ప్రదర్శన ఆకట్టుకుంది. ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా మందిరంలో బాబాకు ప్రత్యేక పూ జలు, అభిషేకాలు నిర్వహించనున్నట ఆలయ ధర్మకర్త తెలిపారు.

కొత్తవలస సంత ఆశీల వేలం ఖరారు



వేలం పాట నిర్వహిస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్ తదితరులు

కొత్తవలస: స్థానిక వారపు సంత ఆశీల వేలంపాట ఖరారైంది. మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం వేలం పాట నిర్వహించారు. రూ.6,36,910లకు పొలమరశెట్టి గంగరాజు వేలం పాట పాడారు. ఈవేలం పాట మూడు పర్యాయాలుగా వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేల కు వేలం పాట ఖరారైంది.గతేడాది రూ.5,78,100కు వేలం పాట పాడుకున్నారు. ఈ ఏడాది గతేడాది మొత్తానికి 10 శాతం కలిపి రూ 6,35,910కు అధికారులు వేలం పాటను ప్రారంభించారు. జెడ్పీ డిప్యూటీ సీఈఓ మాట్లాడు తూ సంతలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఎంపీడీఓ రమణయ్య, ఈఓపీఆర్డీ ధర్మారావు, వెలుగు ఏపీఎం శ్రీనిసరావు పాల్గొన్నారు.

బాలభవన్‌కు ప్రహరీ నిర్మించాలి

చీపురుపల్లి: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న జవహర్ బాలభవన్ కేంద్రానికి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు, సిబ్బంది కోరుతున్నారు. బాలభవన్ కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి బాలభవన్‌లో వంద మందికిపైగా చిన్నారులు సంగీతం, నృత్యం, చిత్రలేఖనం తదితర విభాగాల్లో శిక్షణ పొందుతున్నారు. ప్రహరీ లేకపోవడంతో కేంద్రం పరిసరాల్లో సమీపంలో ఉన్న నివాసితులు చెత్త పారబోస్తున్నారని సిబ్బంది చెబుతున్నా రు. మరోవైపు ఆటోలకుపార్కింగ్ స్థలంగా మారుతోందన్నారు. రెండు దశాబ్దాలుగా ఎన్నో వేల మందికి ఇక్కడ సంగీతం, నృత్యంలో శిక్షణ ఇచ్చారు. వారిలో కొంతమంది దేశ, విదేశాల్లో ప్రదర్శనలు కూడా ఇచ్చారు. అలాంటి బాలభవన్ కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో సిబ్బంది ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారు.

పీఏసీఎస్ వద్ద తుప్పల తొలగింపు



పీఏసీఎస్ వద్ద జేసీబీతో పిచ్చిమొక్కలు, డొంకల తొలగింపు పనులు

వేపాడ: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) భవనం చుట్టూ తుప్పలు,డొంకలు విస్తారంగా పెరిగిపోవడంతో ఆ భవనంలోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. ఈ సమస్యపై సాక్షి పత్రికలో 'పీఏసీఎస్‌కు దారేది' శీర్షికతో శనివారం కథనం వెలువడింది. ఈ కథనానికి పీఏసీఎస్ సీఈఓ పిల్లా అప్పారావు స్పందించారు. భవనానికి ముందు పెరిగిపోయిన పిచ్చిమొక్కలు, డొంకలు, తుప్పలను జేసీబీ యంత్రం సహాయంతో తొలగించారు. అలాగే పాడైన కిటీకీలు , ద్వార బంధాలకు మరమ్మతులు చేయంచారు. భవనం శిథిలమ వ్వడంతో నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని సీఈఓ తెలిపారు.

ఖాదీ వస్త్రాల తయారీపై వీడియో పోటీలు

గుర్ల: ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పొందూరు ఖాదీ వస్త్రాల తయారీపై పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి వి.మురళీకృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు పొందూరు ఖాదీ వస్త్రాలు తయారు చేసే విధానాన్ని వీడియో రికార్డింగ్ చేసి, వీడియోలను గుంటూరులోని చేనేత,జౌళి శాఖ కార్యాలయానికి ఆగస్టు 1వ తేదీ లోగా పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 94923 44466 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పాలిథిన్ సంచులు విక్రయిస్తే కఠిన చర్యలు



ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ మల్లయ్యనాయుడు

విజయనగరం: నిషేధిత పాలిథిన్ సంచులు విక్రయించినా,వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ మల్లయ్యనాయుడు హెచ్చరించారు.వర్షాల కారణంగా జిల్లా కేంద్రంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు ప్రాంతాల్లో ఆయన శనివారం పర్యటించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.నగరంలోని 6,12,35,37,59 సచివాలయాల పరిధుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, కాలువల్లో పూడికతీతలు,నేల కొరిగిన చెట్లతొలగింపు పనులను పరిశీలించారు. అ నంతరం దాసన్నపేట రైతుబజారుకు వెళ్లి,పాలిథిన్ నిషేధంపై కూరగాయల విక్రయదారులకు అవగాహన కల్పించా రు. వినియోగదారులకు నిషేధిత పా లిథిన్ సంచులు ఇవ్వవద్దని, అలా ఇస్తే పరోక్షంగా వారిని వాడమని చెప్పినట్లేనన్నారు. మరోసారి తన పర్యటనలో ఎవరిదగ్గరైనా పాలిథిన్ సంచులు కనిపిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అక్క డి నుంచి పోలయ్యపేట వెళ్లి, అక్కడి కాలువ దుస్థి తిని పరిశీలించారు. డీఈ అప్పారావు, శానిటేషన్ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.పారిశుధ్యపనులను ముమ్మరం చేయాలని,విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నేడు గురుపౌర్ణమి వేడుకలు

మెరకముడిదాం: సోమలింగాపురం గ్రామంలోని శేషసాయి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ఎస్.వి.రమణరాజు, అర్చకులు ఆరవెల్లి కృష్ణశాస్త్రి, శ్రీనివాసశాస్త్రి శనివారం తెలిపారు. స్వామివారికి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకా లు చేయనున్నట్లు చెప్పారు. ఆలయం వద్ద భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. భక్తులంతా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి



వైద్యాధికారులకు సూచనలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

- అధికారులకు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు ఆదేశం
- మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాని సీఎస్‌డీటీపై ఆగ్రహం

మెరకముడిదాం: వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మండల అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి జెడ్పీ చైర్మన్ అతిథిగా హాజరయ్యారు. శాఖల వారీగా సమ స్యలపై అధికారులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో తరచూ పారిశుద్ధ్య పనులు చేయించాలని ఈఓపీఆర్డీ పుష్పారావును ఆదే శించారు. గ్రామాల్లో వీధికుక్కల దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటికి వ్యాక్సిన్ వేసేలా చూడాలని అధికారులకు సూచించారు. సర్వసభ్యసమావేశానికి హాజరుకాని మెరకముడిదాం, చీపురుపల్లి, గరివిడి మండలాల సీఎస్‌డీటీ పిన్నింటి రామారావుపై చర్యలకు తీర్మానం చేసి జాయింట్ కలెక్టర్‌కు అందజేయాలని జెడ్పీ సీఈఓతో పాటు, ఎంపీడీఓ పావనిని, డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్‌ను జెడ్పీచైర్మన్ ఆదేశించారు. అలాగే భైరీపురంలో డ్వాక్రా సంఘాలకు సంబంధించిన ఒక బుక్ కీపర్‌ను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని జెడ్పీచైర్మన్ దృష్టికి రావ డంతో వెలుగు ఏపీఎం ఉమామహేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి తప్పు చేయకుండా బుక్ కీపర్‌ను ఎందుకు తొలగించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. తొలగింపు ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుబాటులో ఉంచాలని ఏఓ శ్రావణితేజకు సూచించారు. ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు లాభదాయకమైన పామాయిల్ తోటలు, సపోటా తోటల సాగుపై దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ ఏపీఓ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో భాగంగా తోటలకు గట్లు ఎత్తుకోవచ్చని చెప్పారు. ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు కొబ్బరి, సపోటా, జీడి మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. మెరకముడిదాం, గర్భాం పీహెచ్‌సీల వైద్యాధికారులు అనిల్‌కుమార్‌రెడ్డి, పూజ, వైస్ ఎంపీపీలు తలచుట్ల హరిబాబు, కందుల పార్వతి, నాయకులు కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్‌కుమార్, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణ గాలికొదిలేశారు

- మహిళలపై దాడులు, అత్యాచారాలపై ఎస్ఎఫ్ఐ నిరసన



ఎస్.కోటలో నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

శృంగవరపుకోట: రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం నిరసన తెలిపా రు. స్థానిక దేవీ జంక్షన్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్ఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికలపై దాడులు, అత్యాచారాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. జిల్లా మాదక ద్రవ్యాల మత్తులో ఊగుతోందని, నేరాలను కట్టడి చేయాల్సిన పోలీసు, ప్రభుత్వ యంత్రాంగాలు ప్రజల రక్షణ గాలికొదిలేసి ప్రజాప్రతినిధుల సేవల్లో తరిస్తున్నారన్నారని మండిపడ్డారు. మహిళా సంరక్షణకు తెచ్చిన చట్టాలు పత్రికలకే పరిమితమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశాంతతకు మారుపేరు అయిన జిల్లా నేడు అత్యాచారాలు, హత్యలు, హత్యాయత్నాలు, గంజాయి అమ్మకాలు, దొంగతనాలు,దోపిడీలకు అడ్డా అయ్యింద న్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, నాయకులు, జిల్లా గత చరిత్రను తెలుసుకుని ప్రజలకు ఏమి కావాలో, దేని గురించి మాట్లాడుకుంటున్నారో కళ్లు, చెవులు తెరిచి గమనించాలని కోరారు. అత్యాచారాలకు పాల్పడిన వాళ్లు ఎవ్వరైనా బాధితులు మన కుటుంబ సభ్యులు అయితే అన్న మానవీయ కోణంలో ఆలోచించి కేసులు నమోదుకు పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకోకుంటే ప్రజా ఉద్యమాలతో జిల్లాలో యంత్రాంగాన్ని మేల్కొలపాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా బాలికల విభాగం కన్వీనర్ భారతి, జాయింట్ సెక్రటరీ రమేష్, డ్రిస్టిక్ట్ మెంబర్ అను, మండల కార్యదర్శి చైతన్యనాయుడు, చరణ్, పార్వతి, అనిత, అనూష, ఉమాశిరీష తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం



ఆలయ ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటుతున్న రామకృష్ణ తదితరులు

వేపాడ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజున పది మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్(జియో) వ్యవస్థాపకులు జి.రామకృష్ణ పిలుపునిచ్చారు. బొద్దాం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఆ గ్రామానికి చెందిన కవలపిల్లలు రమాకుమార్,లక్ష్మణ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా శనివారం కొబ్బరి మొక్కలు నాటారు. వాసవీ వనితా క్లబ్ జిల్లా సహకోశాధికారి వి.సుశీల, జియో ఆర్గనైజేషన్ బొద్దాం కార్యదర్శి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు బల్లంకి సత్తిబాబు, డి.నాగరాజు, సూరిదేముడు, సత్యనారాయణ, బి.హృషికేశ్ లాస్యశ్రీ బి.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ జలమయం



కొత్తవలస: కొత్తవలసలో ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన ద్వారం వద్ద వరద నీరు

కొత్తవలస: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ జల మయమైంది. కాంప్లెక్స్ ప్రధాన ద్వారం వద్ద వరద నీరు నిలిచిపో వడంతో ప్రయాణికులు రాక పోకలు సాగించేందుకు ఇబ్బంది లు పడుతున్నారు. వాహనాల పార్కింగ్ స్థలాన్ని కూడా వరద నీరు ముంచెత్తింది.

పాక్షికంగా దెబ్బతిన్న పూరిళ్లు



లక్కవరపుకోట: దాసుళ్లపాలెంలో బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న రెవెన్యూ సిబ్బంది

లక్కవరపుకోట: తుఫాన్ కారణంగా మండలంలో రెండు పూరిళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు. దాసుళ్లపాలెం గ్రామానికి చెంది న కుంచంగి దేముడమ్మ పూరిల్లు, కుద్దువలస గ్రామంలో పెదిరెడ్ల సింహాద్రి పూరిల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని, బాధితులకు నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నివేదించామని తహసీల్దార్ చెప్పారు. బాధితులకు రెవెన్యూ అధికారులు నిత్యావసర సరుకులు అందజేశారు.